بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ      وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 27.11.2015 (Telugu)

**ఇస్లాం పరిచయం చేయదలచినచో మస్జిద్‌ను నిర్మించుమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి. ప్రతి చోట ఇది గొప్ప రీతిలో పూర్తగుచున్నట్లు మనము చూచుచున్నాము. ప్రజలలో ఎలా మార్పు వచ్చుచున్నదో చూచి వ్యక్తి ఆశ్చర్యపడును.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 27.11.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సూరతుల్ ఇట్లు ప్రసంగించిరి.

మస్జిద్‌ను ప్రారంభించుటకు కొద్ది రోజుల క్రితం నేను జాపాన్ పర్యటించిన విషయము అందరికి తెలుసు. అక్కడి బాహ్య స్థితులను చూచినచో మస్జిద్ నిర్మించుట చాలా కష్టతరమైన విషయము. మన జాపానీ న్యాయవాది నాతో భేటి అయినప్పుడు ఇట్లనిరి. మస్జిద్ పూర్తి అయినందుకు మీకు శుభాకాంక్షలు. కాని నేనిప్పుడు ఆలోచించగా ఈ ప్రాంతములో మీకు మస్జిద్ నిర్మించే అనుమతి లభించినందుకు ఆశ్చర్యపడుదును, నమ్మకం కలుగడం లేదు. నేను మీ పట్ల వాజ్యము వాదించుచుంటిని, కాని విజయము లభించునని నాకు నమ్మకం లేకుండెను. కనుక ఈ సమస్యను వీడుట మంచిదని ఒక సందర్భమున నేను జమాఅత్ నిర్వహకులకు చెప్పియుంటిని. కాని జమాఅత్ సభ్యుల విశ్వాసము కూడ చాలా విచిత్రమైనది. మీరు ప్రయత్నము కొనసాగించండి. ఇన్షాఅల్లాహ్ ఈ స్థము మాకు లభించును, మస్జిద్ నిర్మాణము పూర్తి అగును. ఈ మస్జిద్ నా కొరకు ఒక ఆశ్చర్యకర విషయమే కాక సంకేతము కూడ. ఇది అల్లాహ్ తాలా శుభము. ప్రతి సందర్భమున అతడు జమాఅత్‌కు అందించును. మన విశ్వాసములను పెంచును. ప్రతి కార్యమునకు అల్లాహ్ తాలా సమయము నిర్ణయించెను. ఆ సమయము వచ్చినప్పుడు అల్లాహ్ తాలా శుభముతో ఆ పనులు అగును. అల్లాహ్ తాలా కోరినప్పుడు ఈ మస్జిద్ నిర్మాణములలో ఎన్నో ఆటంకములు యున్నను మస్జిద్ నిర్మించే అనుగ్రహము మనకు కల్పించెను. ఇస్లాం సందేశము ఈ దేశములో అందిచుటకు మొదటి కేంద్రము స్థాపించబడెను. కేవలము ఒక్క కేంద్రము లేదా మస్జిద్ మొత్తం దేశములో ఇస్లాం విద్యను వ్యాపించు ఉద్ధేశమును పూర్తి చేయలేదను విషయములో సందేహము లేదు. కాని నిశ్చయముగా జాపాన్‌లో నిజమైన ఇస్లాం సందేశము అందించుటకు పునాది వేయబడినది. నేను కొందరి అభిప్రాయములను కూడ ప్రస్తావింతును. అహ్మదియ్య జమాఅత్ ద్వారా తెలుపబడిన నిజమైన ఇస్లాంను జాపానీయులు ఏ విధముగా అర్థము చేసుకున్నారో తెలియును. ఇది జరగవలసి యుండెను. ఎందుకనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిస ద్వారనే ఇది విధించబడెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచములోని ఇతర దేశములలో ఇస్లాం నిజమైన సందేశమును అందించుటకు ఎంత వ్యాకులత కలిగియుండిరో, అందుకు ఎంత కృషి చేసేవారో అటులనే జాపాన్ గురించి కూడ ఇట్లు చెప్పినారు. జాపానీయుల కొరకు ఒక పుస్తకము వ్రాయవలెను. ఒక జాపానీ సాహితీవేత్తకు వెయ్యి రూ॥లిచ్చి అనువాదము చేయించవలెను. అనంతరం దానిని వెయ్యి సంఖ్యలో ప్రచురించి జాపాన్‌లో పంచవలెను. జాపాన్‌లో సత్యస్వభావికులు అహ్మదియ్యత్‌ను స్వీకరింతురని కూడ వారు తెలిపిరి. నేడు పవిత్ర ఖుర్ఆన్ అనువాదముతో సహా వేలాది సంఖ్యలో జమాఅత్ తరపున జాపానీయుల కొరకు వారి భాషలో లిటరేచర్

సిద్ధమగుచున్నది. అల్‌హందులిల్లాహ్. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరికను పూర్తి చేయుటకు ఇప్పుడీ మస్జిద్ ద్వారా కోట్లాది ప్రజల వరకు ఇస్లాం సందేశము అందించే ద్వారములను అల్లాహ్ తాలా తెరిచెను. నేను చెప్పినట్లు కొందరి అభిప్రాయములను ప్రవేశపెట్టెదను. దీని ద్వారా ఇస్లాం గురించి ప్రజల అభిప్రాయము మారిపోయినదని తెలియును. ఇంతకు ముందు వేరే అభిప్రాయముండెను. ఇప్పుడు అభిప్రాయము పూర్తిగా మారిపోయెను. మస్జిద్ ప్రారంభోత్సవము, వేడుకలో పాల్గొని మాకు ఇస్లాం గురించి తెలిసినది, ఇస్లాం గురించి మా తప్పుడు అభిప్రాయములు దూరమైనవని వారు బహిరంగంగా అంగీకరించినారు. ఇస్లాం పరిచయం చేయదలచినచో మస్జిద్‌ను నిర్మించుమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి. ప్రతి చోట ఇది గొప్ప రీతిలో పూర్తగుచున్నట్లు మనము చూచుచున్నాము. ప్రజలలో ఎలా మార్పు వచ్చుచున్నదో చూచి వ్యక్తి ఆశ్చర్యపడును. జుమా రోజు జాపానీ అతిథులు మస్జిదులో వచ్చిరి. మొదట కొంత ఆందోళనలో యుండిరి. కొందరు బయట నిలబడిరి. తరువాత లోనికి వచ్చి, మస్జిద్‌లో కూర్చొనిరి. ఖుత్బా కూడ వినిరి. నమాజ్ చదువుచుండగా మమ్ములను చూచిరి. ఖుత్బా విన్న వారు సుమారు 49, 50 జాపానీ అతిథులుండిరి. వీరిలో షింటోఇజమ్‌ను విశ్వసించేవారు, బౌద్ధులు, క్రైస్తవ మార్గదర్శులు, ఆ ప్రాంత పార్లమెంట్ సభ్యులు, ఆచార్యులు, ఇతర శాఖలకు చెందిన వారు పాల్గొనిరి. పాల్గొనినవారి అభిప్రాయములను ప్రస్తావింతును.

Church of Jesus christ నకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ అఫైర్ అయిన ఒసామో గారు ఇట్లనిరి. ఈ మస్జిద్ జాపానీయుల – ఇస్లాం మధ్య ఒక వంతెనగా పని చేయునని నేను ఆశించుచున్నాను.

ప్రీస్ట్ అయిన తాయి జోన్ సాతు ఇట్లనిరి. ఒక బౌద్ధ మతస్తునిగా మస్జిద్‌లో ప్రవేశించి ఎంతో మంచిగనిపించెను. ముస్లిమేతరులు, బౌద్ధులు మస్జిద్‌లో ప్రవేశించరాదని మేము భావించేవారము. సాదర స్వాగతం పలుకడమే కాక నమాజ్, ఖుత్బాలో పాల్గొని మేము చాలా సంతోషించుచున్నాము. ఇస్లాం గురించి మా అభిప్రాయము మారిపోయినది.

సిటి పార్లమెంట్ సభ్యులు ఇట్లనిరి. మేము మా ప్రాంతములో మస్జిద్ నిర్మాణమునకు స్వాగతం పలుకుచున్నాము. అహ్మదియ్య జమాఅత్ అభిప్రాయము మేరకు ఈ మస్జిద్ మానవత్వమును ప్రేమించువారి, ప్రజా సేవ పట్ల నమ్మకమున్న వారికి కేంద్రముగా యుండునని మాకు నమ్మకము గలదు.

ఎషినోమాకి సిటి పార్లమెంట్ సభ్యులు మస్జిద్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొనుటకు ఒక వెయ్యి కి॥మీ॥ ప్రయాణము చేసి వచ్చిరి. ఇట్లనిరి. ఈ అందమైన మస్జిద్‌ను చూడగానే నా ప్రయాణ అలసట దూరమైనది. జాపాన్‌లో భూకంపముల సమయమున అహ్మదియ్య జమాఅత్ మంచి పేరును సంపాదించెను. ఈ మస్జిద్ ఆ మంచి పేరును పెంచుటకు కారణమగును.

ఐచి ఎడ్యుకేషనల్ యూనివర్సిటి ఆచార్యులు చెనిసాకి హిరొకో ఇట్లనిరి. జాపాన్‌లో అహ్మదియ్య మస్జిద్ చాలా అవసరముండెను. ప్రపంచములో ఇస్లాం అందమైన ముఖమును చూపుటలో అహ్మదియ్య జమాఅత్ పాత్ర కీలకమైనది. ఈ మస్జిద్ ద్వారా జమాఅత్ పరిచయము మరింత పెరుగునని, ప్రపంచములో నిజమైన సుఖః శాంతి వ్యాపించునని మేము ఆశించుచున్నాము.

మస్జిద్ ఆవరణలోనే శనివారము సా॥ మస్జిద్ పేరున ఒక వేడుక యుండెను. ఈ వేడుకలో కూడ 109 జాపానీ అతిథులు ఇతర 8 విదేశీ జమాఅతేతర అతిథులు పాల్గొనిరి. ఈ అతిథులలో ఏ.ఎమ్.ఏ.సిటి ఇంటర్నేషనల్ అసోసియేషన్ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, సిటి పార్లమెంట్ సభ్యులు, డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ టూరిజం, అధ్యక్షులు, ప్రీస్ట్ ఆఫ్ సోటో టెంపుల్, ఆచార్యులు, వైద్యులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు ఇంకా ఇతర శాఖలకు చెందిన వారు పాల్గొనిరి.

ఇందులో పాల్గొనిన ఒక బౌద్ధ ప్రీస్ట్ ఇట్లనిరి. ఇమామ్ జమాఅత్ అహ్మదియ్య చాలా మంచి సమయములో వచ్చిరి. మేము ప్యారిస్‌లో ఉగ్రవాదము తరువాత అయోమయ స్థితిలో యుంటిమి. ఎంత అందముగా, సులభమైన రీతిలో వీరు మాట్లాడినారో, ఇస్లాం పరిచయం చేసినారో దానిని విని ఇస్లాం గురించి మా హృదయములో గల అయోమయ స్థితి దూరమైనది. అహ్మదియ్య జమాఅత్ ఆగమనము, ఈ మస్జిద్ నిర్మాణము మా ఆందోళన, ఇబ్బందిని ఒక్క సారిగా దూరము చేసినది.

ఇతో మిరోషి అని మరో న్యాయవాది యున్నారు. వీరు వివిధ సదర్భములలో చట్టపరమైన సహాయము కూడ చేసినారు. వారిట్లనిరి. ఇది నా జీవితములో అన్నిటికన్నా ఉత్తమ దినము. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ మాటలన్ని సత్యముతో కూడినవి. వారొక వైపు శాంతి, మృదత్వమును తెలిపి మరో వైపు నీతి, నిజాయితిని పెంచాలని సూచించిరి. ఇది ఎంతో ఉత్తమమైన, అవసరమున్న విషయము.

ఒక యూనివర్సిటి విద్యార్థి ఇట్లనిరి. నేను బౌద్ధ మత ప్రీస్ట్ కుటుంబీకున్ని. నా గృహము మందిరము. నాకు ఇస్లాం పట్ల చాలా ఆసక్తి యుండెను. కాని ఒక ముస్లింతో మాట్లాడే అవకాశము ఎన్నడు లభించలేదు. పుస్తకములలో లభించిన దానిని చదివినాను. నేడు ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ మాటలు విన్నందున ఇస్లాం నిజమైన చిత్రము నాకు కనిపించినది. ఒక నూతన అధ్యాయము నాపై తెరుచుకున్నది.

ఒక మహిళ యూకి సంగ్‌సాకి గారిట్లనిరి. ఇంత ఉత్తమ వేడుకలో పాల్గొనుటకు ఆహ్వానించినందుకు హృదయపూర్వకముగా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ఈ నగరములో ఇంత గొప్ప మస్జిద్ నిర్మించుట మా కొరకు కూడ ఆనందమైన విషయమే. నేనొక యూనివర్సిటి విద్యార్థిని. వివిధ మతములపై పరిశోధన చేయుచున్నాను. ఈ వేడుకలో పాల్గొనిన తరువాత ఇస్లాం గురించి మాకున్న ఆవగాహన చాలా తక్కువ అయినందున మేము తప్పుడు ఆలోచనకు గురైనామని నేను భావించుచున్నాను. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపాన్యసము ఈ కాలమునకు అవసరమైనది. ఈ ఉపన్యాసము వలన నేను ఇస్లాం గురించి చాలా నేర్చుకున్నాను. జాపానీయులమైన మాకు ఇస్లాం గురించి ఎక్కువ తెలియదు. వాస్తవానికి ఇస్లాంతో భయపడుచున్నాము. ఇస్లాంలో అసలు విషయమేమున్నదో నేటి ఉపన్యాసముతో తెలిసినది. పరస్పర ప్రేమ, సుఖ, శాంతి వారి ముఖము నుండి నాకు కనిపించినది. వారితో భేటి అయిన తరువాత వారిలో నాకు ఎంతో ప్రేమానురాగము కనిపించినది.

మరో జాపానీ మిత్రులు టోయా సాకురాయి గారిట్లనిరి. నేటి ఈ వేడుకలో పాల్గొని అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపన్యాసము వినడంతో ప్రపంచ శాంతి గురించి ఆలోచించే అవకాశము లభించినది. ఈ అవకాశము కల్పించినందుకు హృదయపూర్వకంగా నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ శాంతి గురించే మాట్లాడినారు. దాగియున్న ప్రపంచ ప్రమాదముల నుండి హెచ్చరించిరి. ముస్లిములు ప్రపంచమును జయించదలచినారను భయములను అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా దూరము చేసినారు. మనము వీరితో కలిసి శాంతి కొరకు పనిచేయాలని నేను పదే పదే చెప్పదలచితిని. ఇప్పుడు ఇస్లాం గురించి చదివి, అర్థము చేసుకొనుట మన కర్తవ్యము.

ఇదే విధముగా పాఠశాల ఉపాధ్యాయులైన ఒక జాపానీ మిత్రులు ఇట్లనిరి. కష్టతరమైన సమయములలో అహ్మదియ్య జమాఅత్ వ్యక్తులు ఎల్లప్పుడు మాకు సహాయము చేసినారు. ఈ విషయము నాకింతకు ముందు తెలియదు. వివిధ భూకంపముల, సునామీ సమయములలో అహ్మదియ్య జమాఅత్ సహాయము చేసినదని అనేక ఉపన్యాసకులతో నేనిక్కడ విన్నాను. వీరు ప్రమాదకారులు కారని నేటి తరువాత నేను పఠశాల విద్యార్థులకు చెప్పగలను. అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా ఇస్లాం గురించి చాలా సులభమైన రీతిలో చెప్పినారు. వారి మాటలు

త్వరగా అర్థమయ్యే విధముగా యుండెను. ఈ వేడుకలో పాల్గొన్న మరో మిత్రులు ఇట్లనిరి. ఈ వేడుకలో పాల్గొని అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపన్యాసము విని ఇస్లాం ప్రాథమిక విద్యను తెలుసుకోవలసిన అవసరమున్నదని నాకు తెలుసినది. జాపాన్ ఒక దీవి. ఇక్కడి ప్రజలు బయటి ప్రపంచముతో దూరమున్నారు. అందుకే ఇస్లాం గురించి ఉగ్రవాదము కంటే ఎక్కువ ఆలోచించుటకు ప్రయత్నించరు. ఈ అభిప్రాయమును మార్చుటకు అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఆగమనము, ఈ మస్జిద్ నిర్మాణము ఒక సానుకూల పాత్ర పోషించును.

మరో విద్యార్థి ఇట్లనెను. నేను అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపన్యాసము విని ఎంతో ప్రభావితమైనాను. వారి పదములు హృదయములను మార్చు విధముగా యున్నవనుటలో అనుమానము లేదు. ఉగ్రవాదులు నీచమైన పనులు చేయుచున్నారని ఇమామ్ జమాఅత్ అనిరి. కాని ఇస్లాం బోధనలు ఎంతో మంచివి. ఇస్లాం గురించి మీడియా తెలుపుచున్నది వాస్తవానికి విరుద్ధముగా యున్నది.

అల్లాహ్ తాలా కృపానుసారము మస్జిద్ ప్రారంభోత్సవ చర్చ మీడియాలో కూడ చాలా వరకు అయినది. ఎంతో విస్తృతంగా ఇస్లాం సందేశము జాపానీయులకు అందినది. నాతో 4 మీడియా ఇంటర్వ్యూలు అయినవి. 3 మస్జిద్ కొరకు, 1 టోక్యోలో. మస్జిద్ ప్రారంభోత్సవము సమయమున 5 టి.వి. చానల్స్, వివిధ వార్తాపత్రికల ప్రతినిధులు వచ్చియుండిరి. పత్రికల ద్వారా కూడ చాలా ప్రచారమైనది.

టోక్యోలో కూడ ఒక వేడుక జరిగినది. ఇందులో 63 జాపానీ అతిథులు పాల్గొన్నారు. వీరిలో ఒకరు బౌద్ధమత ప్రధాన ప్రీస్ట్ కూడ యుండిరి. నీహోన్ యూనివర్సిటి చాన్సలర్ కూ యుండిరి. ప్రముఖ కవి వ్యాపార సలహాదారులు గౌ॥ మార్టిన్ కూడ యుండిరి. జాపాన్ రెండవ పెద్ద పత్రిక అసాయి ప్రధాన విలేఖరి కూడ యుండిరి. ఇదే విధముగా జీవిత వివిధ శాకలకు చెందినవారుండిరి. కొందరి అభిప్రాయాలను హుజూర్ తెలిపిరి.

పాకిస్తాన్‌లో మౌల్వీల తరపున అప్పుడప్పుడు అసూయ, కోపము వ్యక్తమగుచుండును. జమాఅత్ ప్రగతి చూచి వారి అసూయ అగ్ని రాజేసుకొనును. గత రోజులలో మౌల్వీల తరపున, కఠినత్వమునాశించు వారి తరపున ఒక క్రూరమైన, నీచమైన సంఘటన పాకిస్తాన్‌లోని జీహ్‌లమ్‌లో సంభవించినది. అక్కడ ఒక అహ్మదీ చిప్ బోర్డ్ కర్మాగారమునకు నిప్పు పెట్టిరి. అహ్మదీ కార్మికులను, యజమానులను సజీవముగా కాల్చివేయుటకు ప్రయత్నించిరి. కాని అల్లాహ్ తాలా కృపానుసారము వారు ఇందులో సఫలము కాలేదు. కాని ధన నష్టము జరిగినది. క్రీ.శ.74లో కూడ వీరు నిప్పు పెట్టిరి. అహ్మదీయులను కష్టపెట్టుటకు ప్రయత్నించిరి. కాని అగ్నిని రాజేసేవారు, అహ్మదీయులను కష్టములో పడేసుటకు ప్రయత్నించిన వారి కోరిక పూర్తి కాలేదు. వారి హృదయ అసంపూర్తి కోరికలు మిగిలియున్నట్లు మేము చూచినాము. అహ్మదీయులకు భిక్షాటన చేయుటకు ప్రయత్నించినవారు యాచించుండగా మేము చూచినాము. జమాఅత్‌తో అల్లాహ్ తాలా వ్యవహారము ఇట్లుండును. ఈ ఆపద మన విశ్వాసములను తగ్గించుటకు కాదు దృఢపరచుటకే.

ఈ కర్మాగారము హ॥జత్ సాహిబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ గారి కుమారులైన సాహిబ్జాదహ్ మిర్జా మునీర్ అహ్మద్ గారిది. వారి మృతి తరువాత వారి సంతానము దీనికి యజమానిగా యున్నది. ఇటువంటి నష్టము సమయమున విశ్వాసుల అభిప్రాయము వలె వీరు అభిప్రాయమును వ్యక్తపరచినందుకు నాకు సంతోషము కలుగుతుంది. వీరి నోట కృతజ్ఞత పదములే వెలువడుచుండెను. వీరి అహ్మదీయ కార్మికుల ప్రాణము, ధనమును అల్లాహ్ తాలా రక్షంచెను. వారిని కాపాడెను. కర్మాగార అధినేత మిర్జా మునీర్ అహ్మద్ గారి పెద్ద కుమారుడు మిర్జా నసీర్ అహ్మద్ తారిఖ్ గారు కర్మాగారములోనే యుండిరి. సెక్యూరిటి ఇంచార్జి ఖమర్ అహ్మద్ గారు కారాగారములో యున్నారు. అల్లాహ్ తాలా వీరి విడుదలకు అనుగ్రహించుగాక! (ఆమీన్) ❋❋❋

BOOK POST (PRINTED MATTER)

To,
..............................................................................
..............................................................................
..............................................................................